# జడ్జి పోస్టులకు 223 మంది పేర్ల సిఫార్సు

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఉన్న హైకోర్టుల్లో 470 జడ్జి పోస్టులు ఖాళీగా ఉన్న నేపథ్యంలో... 223 మంది అభ్యర్థులను జడ్జీలుగా నియమించాలని 15 హైకోర్టులు సిఫారసు చేశాయి. ఢిల్లీ, పంజాబ్ అండ్ హరియాణా, అలహాబాద్, కర్ణాటక, రాజస్తాన్, గువాహటి, బొంబాయి తదితర 15 హైకోర్టులు ఈ మేరకు తమ సిఫారసులను కేంద్రానికి పంపాయి. కేంద్రం నిఘా వర్గాల నివేదికలను పరిశీలించిన అనంతరం వీరి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియంకు పంపుతుంది. కేంద్రం ఇటీవల స్టేట్ జ్యుడీషియల్ సర్వీసెస్, బార్‌కు చెందిన 78 మంది పేర్లను జడ్జీల నియామకం కోసం సిఫారసు చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియంకు పంపింది.